# ఛందస్సు

పద్య లక్షణాలు తెలిపెడి శాస్త్రమును ఛందోశాస్త్రము అని పిలుస్తారు. పద్యాలను వ్రాయ డానికి ఉపయోగించే విధానాన్ని ఛంధస్సు అంటారు. గురు, లఘువులు కలయికచే ఏర్పడేవి గణాలు. ఇటువంటి కొన్ని గణములు కలయిక వలన పద్యము ఏర్పడుతుంది. గురువుని U తోనూ లఘువును I తోనూ సూచిస్తారు.

**లఘువులు** - ఏక మాత్రాకాలంలో ఉచ్చరించబడే దానిని లఘువు అని అంటారు.

(మాత్ర అనగా చిటికె వేయినంత కాలము).

హ్రస్వాచ్చులు అన్నీ లఘువులు.

ఉదా - అ,ఇ,ఉ,ఎ,ఒ

హ్రస్వాచ్చులతో కూడిన హల్లులు లఘువులు.

ఉదా - క,చి,టు,తె,పొ

హ్రస్వమయిన సమ్యుక్తాక్షరాలు లఘువులు.

ఉదా - స్వ,క్ష్మి,త్రి,క్త, మొదలయినవి

హ్రస్వమయిన ద్విత్వాక్షరాలు లఘువులు.

ఉదా - గ్గ,మ్మ,క్క మొదలయినవి

వక్ర సుడి గల హ్రస్వాక్షరములు లఘువులు.

ఉదా - సృ.తృ,కృ మొదలయునవి



తరువాయి పేజీలో..

# ఛందస్సు

గురువులు - ద్విమాత్రా కాలములో ఉచ్చరించబడే దానిని గురువులు అని అంటారు.

ధీర్ఘాలన్నీ గురువులు

ఉదా - ఆ,ఈ,ఊ,ఏ,ఓ,ఐ

ధీర్ఘాచ్చులుతో కూడిన హల్లులన్నీ గురువులు.

ఉదా - సై.కా,తే,చీ

విసర్గతో కూడిన అక్షరములు గురువులు.

ఉదా - త:,దు:,అ:

సున్నా (ం) కూడిన అక్షరాలు అన్నీ గురువులు.

ఉదా - అం,కం,యం,రం

సంయిక్తాక్షరమునకు ముందున్నవన్నీ గురువులు.

ఉదా - లక్ష్మి,పద్మ

ద్విత్వాక్షరమునకు ముందున్నవన్నీ గురువులు.

ఉదా - అమ్మ,అక్క,పువ్వు

పొల్లు హల్లులో కూడిన వర్ణములు గురువులు.

ఉదా - ఖ,ఘ,ఛ,ఝ

# గణ విభజన

| U | U | U | I | U | I | I
య మా తా రా జ భా న స

| | | | |
|---|---|---|---|
| యమాతా | య గణం | IUU | విదేశం |
| మాతారా | మ గణం | UUU | శ్రీరామా |
| తారాజ | త గణం | UUI | శ్రీనాథ |
| రాజభా | ర గణం | UIU | అంబికా |
| జభాన | జ గణం | IUI | రమేశ |
| భానస | భ గణం | UII | పోతన |
| నసయ | న గణం | III | గురువు |
| సయమా | స గణం | IIU | మధురం |

chotakids.com

# వృత్తములు

| పేరు | గణములు | యతిస్థానము | అక్షరముల సంఖ్య |
|---|---|---|---|
| ఉత్పలమాల | భరనభభరవ | 10 | 20 |
| చంపకమాల | నజభజజజర | 11 | 21 |
| శార్దూలము | మసజసతతగ | 13 | 19 |
| మత్తేభము | సభరనమయవ | 14 | 20 |
| మత్తకోకిలము | రసజజభర | 11 | 18 |
| తరళము | సభరసజజగ | 12 | 19 |
| పంచచామరము | జరజరజగ | 10 | 16 |
| మాలిని | ననమయయ | 9 | 15 |
| మానిని | భభభభభభభగ | 13 | 22 |

chotakids.com

# వృత్తములు

**ఉత్పలమాల** – ప్రతీ పాదమునందూ భ-ర-న-భ-భ-ర-వ అను గణములు వరుసగా ఉండును.ప్రతీ పాదములో 20 అక్షరాలు ఉంటాయి.యతిస్థానము 10వ అక్షరము.ప్రాస నియమం కలదు.పద్యములో నాలుగు పాదాలుంటాయి.

| భ | ర | న | భ | భ | ర | వ |
|---|---|---|---|---|---|---|
| విద్య ని | గూఢగు | ప్తమగు | విత్తము | రూపము | పురుషా | ళికిన్ |
| UII | UIU | III | UII | UII | UIU | IU |

**చంపకమాల** – ప్రతీ పాదమునందూ న-జ-భ-జ-జ-జ-ర అను గణములు వరుసగా ఉండును.ప్రతీ పదములో 21 అక్షరాలు ఉంటాయి. యతిస్థానము 11వ అక్షరము.ప్రాస నియమము కలదు.పద్యములో నాలుగు పాదాలుంటాయి.

| న | జ | భ | జ | జ | జ | ర |
|---|---|---|---|---|---|---|
| చదువ | దియెంత | గల్గిన | రసజ్ఞ | తయించు | కదాల | కున్ననా |
| III | IUI | UII | IUI | IUI | IUI | UIU |

తరువాయి పేజీలో..

# వృత్తములు

శార్దూలము - ప్రతీ పాదమునందూ మ-స-జ-స-త-త-గ అను గణములు వరుసగా ఉండును.ప్రతీ పదములో 19 అక్షరాలు ఉంటాయి. యతిస్థానము 13వ అక్షరము.ప్రాస నియమము కలదు.పద్యములో నాలుగు పాదాలుంటాయి.

| మ | స | జ | స | త | త | గ |
|---|---|---|---|---|---|---|
| ప్రారబ్ధా | ర్థములు | జ్జగింప | రుసుమీ | ప్రజ్ఞానీ | దుల్గావు | నన్ |
| UUU | IIU | IUI | IIU | UUI | UUI | U |

మత్తేభము - ప్రతీ పాదమునందూ స-భ-ర-న-మ-య-వ అను గణములు వరుసగా ఉండును.ప్రతీ పదములో 20 అక్షరాలు ఉంటాయి. యతిస్థానము 14వ అక్షరము. ప్రాస నియమము కలదు.పద్యములో నాలుగు పాదాలుంటాయి.

| స | భ | ర | న | మ | య | వ |
|---|---|---|---|---|---|---|
| చెడునే | మోక్షప | దంబపు | త్రకున | కున్ శ్రీకా | ళహస్తీ | శ్వరా |
| IIU | UII | UIU | III | UUU | IUU | IU |